శాంతి ప్రదాత

# శ్రీ ఓంకార్ స్వామీజీ
# ఆత్మకథ

అనువాదము : శ్రీమతి బొప్పన అరుణాదేవి


**ద మిషన్ ఆఫ్ పీస్ - శ్రీ శాంతి ఆశ్రమము**

తోటపల్లి కొండలు

తూర్పుగోదావరి జిల్లా

శాంతి ప్రదాత

# శ్రీ ఓంకార్ స్వామీజీ ఆత్మకథ

**అనువాదము : శ్రీమతి బొప్పన అరుణాదేవి**

ప్రథమ ముద్రణ : 21 జనవరి, 2016
దమిషన్ ఆఫ్ పీస్ - శ్రీ శాంతి ఆశ్రమ శత జయంతి ఉత్సవాలు
21-1-2016 నుండి 21-1-2017 వరకు మరియు
శ్రీ ఓంకార్ స్వామీజీ 122వ జన్మదినము సందర్భంగా

ప్రతులు : 1000

సర్వహక్కులు : **శ్రీ శాంతి ఆశ్రమము**
తోటపల్లి కొండలు

ప్రతులకు : **శ్రీ శాంతి ఆశ్రమము**
తోటపల్లి, వయా శంఖవరం, తూ॥గో॥ జిల్లా - 533 446
ఫోన్ : 08868 - 244266 సెల్ : 9246694228

ముద్రణ : **కర్షక్ ఆర్ట్ ప్రింటర్స్**
40-ఎపిహెచ్‌బి, విద్యానగర్, హైదరాబాద్ - 44
ఫోన్ : 040-27618261

## కృతజ్ఞతాభివందనములు

శ్రీ శాంతిఆశ్రమ శతజయంతి మరియు స్వామీజీ 122వ జన్మదిన సందర్భంగా వెలువడుతున్న **"శాంతిప్రదాత శ్రీ ఓంకార్ స్వామీజీ ఆత్మకథ"** అన్న అమూల్యమైన ఈ గ్రంథమునకు ఆర్థిక సహాయము అందించిన హైదరాబాద్ వాస్తవ్యులు శ్రీ ఆర్. నరసింహరాజు గారు మరియు వారి కుటుంబ సభ్యులు భగవత్ కృపకు పాత్రులువుదురు గాక! పరమ పూజ్య శ్రీ ఓంకార్ స్వామీజీ మరియు పూజ్య జ్ఞానేశ్వరి మాతాజీ వారు వారందరికి సకల శాంతి సౌభాగ్యములను మరియు భక్తి జ్ఞాన వైరాగ్యములను ప్రసాదించెదరు గాక!

– ఆశ్రమ యాజమాన్యం



శ్రీ ఓంకార్ స్వామీజీ

ఓం శ్రీ గురుభ్యోనమః

## శాంతి ప్రదాత శ్రీ ఓంకార్ స్వామీజీ ఆత్మకథ

# విశ్వశాంతి ప్రార్థన

పరమ పవిత్రాత్మ స్వరూపా!

నీవు మా అందరి లోపల, బయటా, క్రింద, పైనా, అంతటా నిండియున్న సర్వాంతర్యామివి. మా అణువణువులోనూ నిండి ఉన్న వాడివి. నీవు మా నేత్రములకు నేత్రములై, చెవులకు చెవివై, హృదయానికి హృదయానివై, మనస్సుకు మనస్సువై, బుద్ధికి బుద్ధివై, శ్వాసకు శ్వాసవై, ప్రాణములకు ప్రాణానివై, ఆత్మకు ఆత్మవై వెలుగొందుతున్నావు.

నీ ఉనికిని ఇప్పుడు ఇక్కడ తెలుసుకునే భాగ్యాన్ని మాకు ప్రసాదించు. అందుకొరకై నిన్ను ప్రార్థిస్తున్నాము.

తూర్పు, పడమర, ఉత్తర, దక్షిణములలోని ప్రజలందరు నీ దివ్యత్వాన్ని గ్రహించుదురు గాక!

అన్ని జాతుల వారు, అన్ని దేశాల వారు, ప్రతి ఒక్కరూ శాంతి సౌఖ్యాలతో వర్ధిల్లుదురు గాక!

ఇదే మా మనఃపూర్వక ప్రార్థన. ప్రతి ఒక్కరిలో శాంతి నెలకొను గాక!

లోకాస్సమస్తా స్సుఖినోభవంతు!

ఓం శాంతిః శాంతిః శాంతిః

# పీఠిక

ఈ ఆత్మకథ ఒక చిన్న మట్టి విత్తనం అంచలంచెలుగా ఎదిగి ఒక మహా వటవృక్షంగా ఎదిగి ఎందరికో నీడనిచ్చి సేదతీర్చిన వైనాన్ని మన ముందు ఆవిష్కరిస్తుంది. అందరిలాగ పసి ప్రాయపు చేష్టలతోనే పెరిగినా, ఊహించని రీతిలో అసాధారణమైన స్థాయికి ఎదిగి సర్వసంగ పరిత్యాగిగా మారిన శ్రీ ఓంకారస్వామి ఆత్మకథ ఇది. వారే శ్రీ శాంతి ఆశ్రమ స్థాపకులు. శాంతి ప్రదాత.

ఈ ఆత్మకథలోని సౌందర్యం ఏమిటంటే, తేలికయిన భాషలో అనంతమయిన అర్థాన్ని ఇమిడ్చి అందించటం, ప్రతి పదంలోను స్వామి తన ఆధ్యాత్మిక అనుభవాన్ని పండించటము. ఒక్కో పర్యాయం నాకు చాలా ఆశ్చర్యం కలుగుతుంది. స్వామి ఓంకార్ అంత ఉన్నతోన్నత శిఖరాలను ఎలా అధిగమించారా? అని అనిపిస్తుంది.

ఆయన తన బాల్యం నుండి ఒక్కో మెట్టు ఎక్కుతూ స్వీయ అనుభవంతో విశ్వ దర్శనాన్ని వరంగా పొందారు. వారి అనుభవాల్లో గొప్ప దార్శనికత ఉంది. దానినే వారు ఎంతో సులభంగా, తేలికగా మన హృదయాలకు హత్తుకునే విధంగా వివరించారు.

స్వామి ఓంకార్ తన స్వీయ చరిత్రను వివరిస్తూ తన అనుభవ జ్ఞానాన్ని, సత్యాన్వేషణని, విశ్వ వివేచనని రంగరించి మానవాళికి అందించారు. అందులో అతిశయోక్తులు గాని, సూక్తులు గాని, సుభాషితాలు గాని, గ్రంథాల్లోని విషయాలు గాని ఎక్కడా ప్రస్తావించలేదు. కేవలం తన అనుభవ సారాన్ని మాత్రమే అమృత ప్రాయంగా అందించారు. వారు వివరించిన విధానం అత్యంత సరళంగా, సూటిగా మన హృదయాలను ఆనందంతో నింపి వేస్తుంది.

నాకు అర్థమయినంతవరకు తాను పొందిన ఆత్మానందాన్ని స్వామి మనకు అందించడానికి ప్రయత్నించారు. వారికి గురుత్వంపై నమ్మకం లేదు. తన్ను తాను ఒక ఆధ్యాత్మిక గురువుగా వారెన్నడూ భావించలేదు. **“నా మీద ఎన్నడూ ఆధారపడకు, అంతేకాదు ఎవరి మీదా ఆధారపడకండి. నీలో అంతర్యామిగా వెలుగుతున్న ఆ చైతన్యంపై ఆధారపడు. ఆ చైతన్యమే నిజమయిన గురువు. అతనెప్పుడూ నీకు విజయాన్నే అందిస్తాడు”** అంటారు స్వామీజీ. స్వామి ఆ విధంగా చెప్పినా, ఎందరో వారిని తమ ఆధ్యాత్మిక గురువుగా భావించి ఆశ్రయించారు.

స్వామి తనలో వెలుగొందుతున్న ఆత్మజ్యోతిని దర్శించారని నేను భావిస్తున్నాను. అందరికి అది సాధ్యం కాకపోయినా ఆ పరంజ్యోతి ప్రతి ఒక్కరిలో వెలుగుతూనే ఉంది. స్వామీజీ ఆత్మకథని చదివిన వారికి ఆ పరంజ్యోతిని దర్శించే మార్గం సులభ సాధ్యం అవుతుందని భావిస్తున్నాను.

ఓంకార్ స్వామీజీ నిజమయిన సత్యాన్వేషి. ఆయన స్థాపించిన ఆశ్రమం శాంతి బీజాలను అందరి జీవితాలలో నాటింది. మనశ్శాంతి విశ్వశాంతికి దారి తీస్తుంది. ఆ సత్యాన్ని చాటి చెప్పటానికే స్వామీజీ అవిశ్రాంతంగా కృషి చేశారు. శాంతి ఆశ్రమ స్థాపన ద్వారా దానిని వారు సాకారం చేశారు.

స్వామీజీ తన జీవితకాలము చేసిన సాధన ద్వారా లభించిన అమృత ఫలాన్ని తన స్వీయ చరిత్ర ద్వారా లోకానికి అందించారు. నిజమయిన సాధకులకు, జిజ్ఞాసువులకు, ఆత్మజ్ఞానాభిలాషులకు ఆ అమృత ఫలాలను అందించే నందనవనమే ఈ స్వీయచరిత్ర. స్వామీజీ తన తపస్సిద్ధి ద్వారా సేకరించిన జ్ఞానమకరందాన్ని తనవితీరా గ్రోలటానికి మన మనస్సును, హృదయాంతరంగాన్ని పరిశుద్ధి గావించుకోవాలి.

స్వామీజీ అందించిన సందేశము సర్వకాల సర్వావస్థలకీ అతీతమయినది. ప్రస్తుత కాలానికి అది చాలా అవసరము. సాధకులు, పాఠకులు వారందించిన జ్ఞాన రత్నాలను అంది పుచ్చుకోవటానికి వారి ప్రయత్నం వారు చేయాలి.

స్వామీజీ గొప్ప కర్మయోగి. వారు నిరంతరము ఇతరుల ఆత్మోన్నతికి సహాయ సహకారాలు అందిస్తూనే ఉంటారు. క్షణం తీరిక లేకుండా ఏదో ఒక పనిచేస్తూనే ఉంటారు. ఫల వృక్షాలకు నీరు అందిస్తూ, మూగ జీవాలకు ఆహారాన్ని సమకూరుస్తూ, క్రొత్త క్రొత్త ఫల మొక్కలను నాటుతూ కనిపిస్తారు. **'పనిచేయటమే పరమాత్మ సేవ'** అంటారు స్వామి. సృష్టిలోని అత్యల్ప ప్రాణికి సేవ చేయటమే నిజంగా పరమాత్మను సేవించటము అనేవారు. పని చేయని వానికి తిండి తినే హక్కులేదు అని సోమరిపోతుల గురించి చెప్పి ఆశ్రమంలో ఎవరినీ సోమరిగా ఉండనిచ్చేవారు కాదు. ఆ మహితాత్ముని కర్మ యోగము కేవలము మానవులకే కాదు జంతువులకు కూడా వర్తించేది.

**"నిశ్చలమై, నిర్మలమయిన అంతరంగమే భగవంతుని నివాసం"** అంటారు స్వామీజీ. **"దివ్యత్వం నీలో ఉంది. దాని కోసం అన్వేషించు. దానిని అనుభవంలోనికి తెచ్చుకో. స్వయం ప్రకాశ స్వరూపమయిన భగవంతుని నీలో దర్శించదానికి ప్రయత్నించు"** అన్నదే స్వామీజీ సందేశము.

ఈ ప్రపంచం సువిశాలమయినది. కాని ఆత్మజ్ఞానాన్వేషకులు చాలా కొద్ది మంది అన్నది సత్యం.

ఆత్మజ్ఞాని కళ్ళు మూసుకొని, ధ్యానించి పరమాత్మను దర్శించనక్కరలేదు. అతను సర్వత్రా అన్నిటా, అందరిలో ఆ పరమాత్మను దర్శించగలడు, అనుభూతి చెందగలడు. స్వామి ఓంకార్ అటువంటి ఆత్మ జ్ఞాని.

తేది : 11-7-1970

సుల్తాన్‌బజార్, హైదరాబాద్ **- స్వామి రామానంద తీర్థ**

# సమర్పణ

ఈ రోజుల్లో నేను చేసే ప్రతి పని కూడా ఒక నివేదనలాగా అనిపిస్తోంది. భగవంతునికి నేను చేసే పూజ, అంతర్యామిగా కొలువైన సర్వేశ్వరుడికి, దివ్యతేజస్సుకు, నిరంతరము మార్పు చెందనిది, అది ప్రతి జీవి హృదయంలో అణువు అణువునా నెలకొని వుండే శాశ్వత సత్యము, అణువు నుండి అతి పెద్ద గ్రహము దాకా వ్యాపించి ఉండే సర్వేశ్వరుడికి నేను సమర్పించే నివేదన.

నా ఈ ఆత్మకథ కూడా నివేదనే. పాఠకులకు, ప్రియమయిన భక్తులకు, ప్రత్యేకించి కుమారి జ్ఞానేశ్వరికి, ఎల్లప్పుడూ ఇతరుల గురించే తప్ప ఆమె తన గురించి ఏ క్షణమూ ఆలోచించదు. ఆమె ఈ ఆత్మకథని సగానికిపైగా టైపు చేసింది. అలాగే సుశాన్ రెనాల్డ్ నిస్వార్థసేవకురాలు. మరియు భక్తురాలు. ఆమె ఆత్మకథని పూర్తిగా టైపు చేసి అధ్యాయాలుగా దాన్ని చక్కగా తయారుచేసింది. ఎంతో ప్రేమతో, నిస్వార్థంగా ఈ పనిని పూర్తి చేసింది.

భగవంతుని ఆశీస్సులు వారిద్దరి మీదా ఉండుగాక! శాంతి, ఆధ్యాత్మిక వికాసానికి దారితీయుగాక! దివ్యత్వము అనేది మనందరికి వారసత్వంగా వస్తోంది. అవన్నీ వారికి లభించుగాక! వారిద్దరూ ఈశ్వరుడి చేత ఎన్నుకోబడిన దేవదూతలు. వారి జీవితాలు అంకితమయిపోయాయి. నిస్వార్థమయిన వారి జీవితాలు ప్రేమ, సేవ, దివ్యజ్యోతి లాంటిది. వారిద్దరూ కవల పిల్లలు లాంటివారు. ఒకరి పట్ల ఒకరికి ఎంతో ప్రేమ. ఒక క్షణము కూడా వారిద్దరూ భగవంతుని బిడ్డలకి సేవ చేయకుండా ఉండలేరు. ఎంతో నిస్వార్థంగా, ఎలాంటి గౌరవాలు, పురస్కారాలు ఆశించకుండా సేవలందిస్తారు. ఈ ఆత్మకథ ఆ ఇద్దరు కవల సోదరీమణులకే కాకుండా ప్రేమమూర్తులయిన సోదర సోదరీమణులందరికి, అన్ని మతాల వారికి, అన్ని దేశాల వారికి నివేదనగా సమర్పిస్తున్నాను.

భగవంతుని అపూర్వమయిన ఆశీస్సులు ఎల్లప్పుడూ బడా రామీ, చోటా రామీ మీద ఉండుగాక! అవి రెండూ ఎంతో విశ్వాసపాత్రమయిన, ఎల్లప్పుడు నన్ను అనుసరించి తిరిగే కుక్కలు. సదా ధ్యానము చేసుకోవడానికి జ్ఞాన గుహకి వెళ్ళినప్పుడు అవి నన్ను అనుసరించి వచ్చేవి. ఈ భూమి మీద వికసించిన ప్రతి పుష్పమూ, ఆకాశంలో వెలిగే ప్రతి నక్షత్రము, గ్రహము నా జీవితంలో నాకు ఎంతో ఆహ్లాదాన్ని, స్ఫూర్తిని అందించాయి. భగవంతుడు ఆశీస్సులు అందరిపైనా వర్షించుగాక! అందరికీ శాంతి లభించుగాక!

ఓం...ఓం...ఓం...

**స్వామి ఓంకార్**

# హృదయపూర్వకమైన కృతజ్ఞత

భగవంతుని ఆజ్ఞ లేనిదో గడ్డి పరకైనా కదలదని మన పెద్దల వాక్కు కదా! ఆయన అనుగ్రహముతో ఎప్పుడు, ఎవరి ద్వారా, ఏ కార్యము జరగవలసి యున్నదో తెలియదు. కొన్ని, కొన్ని సంఘటనలు విచిత్రముగా జరుగుచుండును.

పూజ్యశ్రీ ఓంకార స్వామీజీ వారి ఆత్మకథ వారు చాలా సంవత్సరముల వరకు వ్రాయలేదు. ఎవరైనా అడిగినా ప్రస్తుత క్షణములో జీవించువారికి గతం గురించి ఎందుకు అనేవారు. ఆశ్రమవాసులు, ఆశ్రమ శ్రేయోభిలాషులు, అభిమానులు కోరగా, కోరగా చివరకు దైవాజ్ఞచే ఒక శుభదినమున ఆంగ్లములో ప్రారంభించి పూర్తి చేసిరి. ఆశ్రమ భక్తులైన శ్రీమతి అద్దేపల్లి వివేకానందదేవి గారు ఆత్మకథను క్లుప్తముగా తెలుగులో అనువదించి, చాలా సంవత్సరములు అయ్యెను. అవి గూడా అయిపోవుటచే మరల ప్రింటు చేయు ప్రయత్నములో వుంటిమి. ఇంగ్లీషులో ఉన్నట్లుగా పూర్తిగా తెలుగులో అనువాదము జేసిన బాగుండునని చాలా మంది కోరుచుండిరి.

శ్రీ శాంతిఆశ్రమ శతజయంతి త్వరలో రానున్నది గదా అప్పటికైనా చేయించిన బాగుండును కదా! ఎవరిచే అనువాదము చేయించవలయునని సంకల్పము రాగా యిద్దరు స్ఫురణకు వచ్చిరి. ఒకరు శ్రీ సముద్రాల లక్ష్మణయ్య గారు, ఆశ్రమ అభిమానులు, శ్రీ స్వామీజీకి సన్నిహితులు. రెండవ వారు శ్రీమతి బొప్పన అరుణాదేవి గారు. ఆమె చాలా సంవత్సరముల క్రిందట ఒకసారి కోటగిరిలో ఉన్న శాంతి ఆశ్రమానికి వచ్చారు. అది మాకు వారి పరిచయము. కాని ఆమె రచనలు, ముఖ్యముగా మహాత్ముల జీవితములు, దేశభక్తుల జీవితములు గురించి వ్రాయు సందేశములు హైదరాబాదులో ఉన్న శివానందాశ్రమము వారు ప్రచురించుచున్న శివానంద భారతి పత్రికలోను, మరికొన్ని ఇతర పత్రికల్లోను ప్రచురించుచుందురు. అవి చదువుచున్నప్పుడు ఆమెకు మహాత్ముల యందున్న భక్తి భావన, ఆమె యొక్క సరళమైన మాతృభాష మనస్సునకు ఉత్తేజము కల్గించును. వాటితో ఆమె మాకు సన్నిహితము అయ్యారు.

శ్రీ సముద్రాల లక్ష్మణయ్య గారికి ఒక జాబు వ్రాసితిని. శ్రీ స్వామీజీ, ఆత్మకథ ఆంగ్లములో ఉన్నది. ఆశ్రమ శతజయంతి సందర్భముగా తెలుగు చేయించవలెనని సంకల్పము. మీరు గాని, శ్రీమతి అరుణాదేవి గారు గాని చేయవలసి ఉండునని వ్రాయగా, వారు వెంటనే దీనికి అరుణాదేవియే సమర్థులు. తప్పక ఆమెచే జేయించవలయును. నేను ఆమెకు చెప్పెదనని వారు ఆశీర్వదించిరి. వెంటనే ఆమెకు ఫోను చేసి మాట్లాడగ,

రెండో మాట లేకుండగా, తప్పక ప్రయత్నించెదను. అటువంటి అదృష్టము కన్న వేరేదేమున్నదని ఎంతో ప్రేమగ అంగీకరించిరి. ఆమె ఎన్నో కార్యక్రమములలో ఉన్ననూ, ఎంతో శ్రమపడి ఉత్సాహముగా, ఆనందముతోను స్వామీజీ ఆత్మకథను సరళమైన భాషలో చాలా అద్భుతముగా పూర్తి జేసిరి. ఆమెకు ఈ మాటలతో ఏ విధముగా కృతజ్ఞతను తెలుపవలయునో తెలియకున్నది.

భగవంతుడు ఆమెను అయురారోగ్యములతో, నిత్య శాంతితో సదా బ్రోచుగాక యనియే మా ప్రార్థన. మరియు శ్రీమతి అరుణాదేవి గారికి ఈ కార్యములో సహకరించిన సహృదయులందరికీ మా శుభాశీస్సులు.

తేదీ : 21-11-2015

**మీ జ్ఞానేశ్వరి**

# నివేదన

**– డా॥ సముద్రాల లక్ష్మణయ్య**
తిరుపతి

**అమోఘం శాంతి సందేశం సర్వత్ర జగతీతలే।**
**పరివ్యాప్తం కృతవతే ఓంకారస్వామినే నమః॥**

భూతలమంతటా ఫలప్రదమైన శాంతి సందేశాన్ని వ్యాపింపచేసిన శ్రీ ఓంకారస్వామి వారికి నమస్సులు.

**శాంతి సౌఖ్యప్రదం దివ్యం శాంత్యాశ్రమపదం ముదా।**
**ప్రతిష్ఠితవతే శ్రీమదోంకారస్వామినే నమః॥**

శాంతినీ, సౌఖ్యాన్నీ ప్రసాదించే దివ్యమైన శాంత్యాశ్రమస్థానాన్ని సంతోషంతో ప్రతిష్ఠించిన శ్రీమదోంకార స్వామి వారికి వందనాలు.

**యేనాత్మశర సంధానం ధనుషి ప్రణవాత్మకే।**
**కృత్వా లక్ష్యమనుప్రాప్తం బ్రహ్మతం స్వామినం భజే॥**

ఏ మహనీయులు ప్రణవరూపమైన ధనుస్సులో ఆత్మ అనే బాణాన్ని సంధించి లక్ష్యమైన బ్రహ్మప్రాప్తిని పొందారో, అట్టి శ్రీ ఓంకార స్వామి వారికి ప్రణామాలు.

**భక్తానాం మార్గనిర్దేశం కర్తుం యేన కృపాళునా।**
**నిబద్ధం స్వచరిత్రం త మోంకార స్వామినం భజే॥**

ఏ దయామయులు భక్తులకు మార్గనిర్దేశం చేయడానికై స్వీయచరిత్రను రచించారో, అట్టి శ్రీ ఓంకారస్వామి వారిని సేవిస్తున్నాను.

**ఓంకార స్వామినం నేమి సర్వత్ర సమదర్శనమ్।**
**నేమి జ్ఞానేశ్వరీం దేవీం తద్భక్తాంశ్చ నమామ్యహమ్॥**

అంతటా సమదర్శనం కల్గియుండిన శ్రీ ఓంకారస్వామి వారికి ప్రణమిల్లుతున్నాను. పూజ్యశ్రీ జ్ఞానేశ్వరీదేవి గారికి నమస్కరిస్తున్నాను. వారి భక్తులందరికీ నా ప్రణామాలు.

భారతావని పరమ పావనమైనది. ఈ పావనత్వం ఆధ్యాత్మిక విజ్ఞానం వల్ల కల్గిందే కాని దానికి మరొక కారణం లేదు. ఆధ్యాత్మజ్ఞానసంపన్నులైన మహనీయులు ఈ పవిత్ర భారతభూమిలో సర్వకాలాలలోనూ సంభవించారు.

అతి ప్రాచీనకాలానికి చెందిన మహర్షుల వంటివారు ఈ కాలంలో లేరని భావించరాదు. శ్రీ రామకృష్ణపరమహంస, శ్రీ వివేకానందస్వామి, శ్రీ శారదామాత, శ్రీ రమణమహర్షి, శ్రీ శివానందస్వామి మున్నగు మహా మహితాత్ములు ఈ కాలానికి చెందినవారే కదా!

ఈ కోవకు చెందినవారే శాంత్యాశ్రమ వ్యవస్థాపకులైన శ్రీ ఓంకారస్వాముల వారు. ఋషి పరంపర మన దేశంలో అవిచ్ఛిన్నంగా కొనసాగుతున్నదనడానికి నిదర్శనం పైన పేర్కొన్న బ్రహ్మానుభవసంపన్నులే.

ఈ దేశంలో పుట్టిన బ్రహ్మజ్ఞులు భూతలంలోని సర్వ ప్రజలకూ కర్తవ్యబోధకులుగా విలసిల్లుతారని ఓనాడో మనువు చెప్పిన మాట నేటి కాలపు శ్రీ వివేకానందస్వామి, శ్రీమదోంకారస్వామి వంటి పవిత్రాత్ములు యదార్థమని చాటినారు. వీరి ప్రబోధాలు భారతీయులకు మాత్రమే పరిమితం కాక విదేశాలలో కూడా ఆత్మ చైతన్యం కల్గించారు. ఇందుకు వారి ఆంగ్ల భాషా పరిజ్ఞానం ఎంతో ఉపకరించింది.

మనకు సంప్రదాయసిద్ధంగా వచ్చిన ధర్మపీఠాలు, మఠాలు అనేకం ఉన్నాయి. కాని అందులో అనేక సంస్థలకు చెందిన గురువులు వర్ణవ్యవస్థ, కులభేదం, లింగ భేదం వగైరా భేదాలకు ప్రాముఖ్యం కల్పించి అమోఘమైన బ్రహ్మవిద్యను సామాన్య ప్రజానీకానికి అందుబాటులో లేకుండా చేశారు. ఈ కాలంలో అవతరించిన పైన పేర్కొన్న మహామహులు అట్టి భేదభావాన్ని నిరసించి జిజ్ఞాస గల జనులకందరికీ ఆత్మ జ్ఞానామృతాన్ని పంచిపెట్టారు. అట్టి గురువర్యులలో అగ్రశ్రేణికి చెందినవారు శ్రీ మలయాళ సద్గురు స్వాముల వారు, శ్రీ ఓంకారస్వాముల వారు మున్నగు వారని నిస్సంశయంగా చెప్పవచ్చు.

శ్రీ మలయాళస్వామీజీ స్థాపించిన వ్యాసాశ్రమంలో బాల్యంలో విద్యనభ్యసించిన నేను నా విద్యార్థిదశ నుండీ శ్రీ ఓంకారస్వాముల వారిని గురించీ, వారు స్థాపించిన శాంత్యాశ్రమాన్ని గురించీ వింటూ వుండినాను. 1975లో శ్రీ మలయాళస్వాముల వారి జీవిత చరిత్ర వ్రాసే సందర్భంలో వ్యాసాశ్రమ స్థాపనకు ముందే నెలకొల్పబడిన

శాంత్యాశ్రమాన్ని గురించీ, శ్రీ ఓంకారస్వాముల వారిని గురించీ, శాంతి పత్రిక గురించీ అందులో సంగ్రహంగా పేర్కొన్నాను.

ఆ తరువాత విశాఖపట్టణంలో శాంత్యాశ్రమంలో ఒకసారి శ్రీ జ్ఞానేశ్వరీ – శ్రీ శాంతి మాతాజీల సమక్షంలో పూజ్యపాదులైన శ్రీ ఓంకార స్వాముల వారిని సందర్శించే సౌభాగ్యానికి నోచుకున్నాను. వారి ఆశీర్వాదం పొందాను. అప్పుడు సమీపంలోనే ఉండిన సముద్రం నుండి వినిపించే ఘోష ఓంకార నాదమే అని వారు దయతో నాకు నిర్దేశించారు.

ఒక సందర్భంలో తిరుపతి మార్గాన ప్రయాణం చేస్తూ వుండిన పూజ్యశ్రీ జ్ఞానేశ్వరీ మాతాజీ వారు అప్రార్థితంగా మా యింటికి వచ్చి నన్ను ధన్యుణ్ణి కావించారు. శాంత్యాశ్రమ మాసపత్రిక 'శాంతి'లో తరచూ శ్రీ మలయాళ స్వాముల వారి వ్యాసాలు, ప్రచురింప బడుతూ వుండడం అందరికీ విదితమే. ఇది పత్రికా నిర్వాహకుల సమన్వయ దృష్టికి చక్కని నిదర్శనము.

స్వయంగా వ్రాసుకొన్న స్వీయ చరిత్రలు, ఇతరులు వ్రాసిన చరిత్రలూ – అని జీవిత చరిత్రలు ముఖ్యంగా రెండు విధాలుగా వుంటాయి. మహాత్మాగాంధీ గారు కూడా 'సత్యశోధన' అన్న పేరుతో తమ జీవిత చరిత్రను రచించారు.

శ్రీ ఓంకారస్వామి వారి ఆత్మకథ అన్నివిధాలా జిజ్ఞాసువులైన పాఠకులకు ఆత్మ చైతన్యప్రదమై ఉన్నది. పలుమార్లు అమెరికాకు కొనసాగిన రాకపోకలలో వారెదుర్కొన్న కష్టాలు, పాశ్చాత్య శిష్యులు తమను ఆదరించిన తీరుతెన్నులు, 'హృషీకేశ్' మున్నగు ప్రదేశాలలో వారున్నప్పుడు వారి వ్యక్తిత్వాన్ని గుర్తించి బహువిధ సేవలందించిన భక్తుల సౌజన్యము ఇత్యాదిగా గల విశేషాంశాలు పాఠకుల హృదయాలను కదిలిస్తాయి.

ముఖ్యంగా శ్రీ రామతీర్థస్వామి వారి మీద తమకు గల ప్రీతిని, ఆదరాతిశయాన్నీ ఇందులో స్వామీజీ సముచితంగా పేర్కొన్నారు. శ్రీ శివానంద స్వాముల వారితో వారికి గల ఆత్మీయతను చక్కగా నిర్దేశించారు.

ఇక చర ప్రాణులైన పశు పక్ష్యాదుల పట్లనే కాక, అచరములైన చెట్లు, చేమల పట్ల కూడా శ్రీ ఓంకారస్వాముల వారు ఎంతగా ఆత్మీయత కల్గియుండినారో, వాటిని కూడా ఎలా సేవించినారో, ఇందులో అద్భుతంగా నిరూపించినారు.

శ్రీ ఓంకారగురుదేవుల హృదయం దయామయం. దయగల హృదయమే భగవన్నిలయమని శ్రీ మలయాళస్వామీజీ చెప్పేవారు. స్వార్థపరులు శక్తిహీనులకు కష్టాలు కల్గించినప్పుడు, రక్షకభటుల వల్ల కూడా సామాన్య జనులకు విపత్తులు సంభవించినప్పుడు శ్రీ స్వాముల వారు దీనుల పట్ల కరుణించి వారి వ్యధలను తీర్చుటకు చేసిన కృషిని కూడా ఈ చరిత్రలో చూడవచ్చు. శ్రీ జ్ఞానేశ్వరీమాతాజీ వంటి భక్తి సంపన్నులు తమను సేవించిన విధానాన్ని కూడా ఇందులో స్వామీజీ వివరించారు.

ఆధ్యాత్మిక జ్ఞాన సంపన్నుడైన మహనీయుడు తలపెట్టిన లోకోద్ధారక కార్యక్రమములు నిర్విఘ్నంగా నెరవేరుతాయన్న సత్యాన్ని ఈ చరిత్రలో పలు సందర్భాలలో గమనించవచ్చు. అలా జరగడం వల్లనే శాంత్యాశ్రమం గానీ, దాని శాఖలు గానీ సర్వతోముఖమైన అభివృద్ధిని పొందగలిగాయి.

వివిధ మతాల పట్ల శ్రీ ఓంకారస్వాముల వారికి గల సమన్వయదృక్పథం ఆశ్చర్యావహమైనది. వారు రూపొందించిన 'శాంతి ప్రార్థన' కూడా అమోఘమైనదే. ఆ ప్రార్థన వ్యాప్తికి, శ్రీ స్వాముల వారు చూపిన ఆసక్తి ప్రపంచం శాంతిమయంగా భాసించాలన్న వారి ఆకాంక్షను వ్యక్తం చేస్తున్నది. శాంతి లేని వానికి సుఖం లేదు. అశాంతికి నిలయమైన ఈ జగత్తులో ముఖ్యంగా సాధించదగినది 'శాంతి'యే. అట్టి శాంతిసాధనలో శ్రీ ఓంకారగురుదేవులు, వారి పీఠములో ఉండి ఆశ్రమ కార్యాలను చిత్తశుద్ధితో నిర్వర్తిస్తున్న శ్రీ పూజ్య జ్ఞానేశ్వరీమాతాజీ వారు, వారి అనుయాయులు – అందరి కృషీ శ్లాఘనీయము. అందరూ వందనీయులే! అందరికీ కృతజ్ఞతలు తెలుపవలసినదే.

ఈ చరిత్రను తెలుగులోకి అనువదించిన ఆత్మ సోదరి శ్రీమతి అరుణాదేవి గారి పుణ్యాతిశయం ఇంతింతనరానిది. ఆ పుణ్యఫలంగానే ఈ అనువాద రచనావకాశం ఆమెకు లభించింది.

ఈ అనువాదం చదువుతున్నప్పుడు ఇదొక స్వతంత్రమైన తెలుగు రచనగానే నాకు తోచిందే గాని అనువాదంగా తోచలేదు. ఆధ్యాత్మిక ప్రసంగాలలో కూడా మంచి నైపుణ్యం కల ఈ ఆత్మసోదరి ఇంతకు ముందే ఎన్నో రచనలు చేసి వున్నారు. శ్రీ రామకృష్ణమఠం, శ్రీ వ్యాసాశ్రమం – వీరి రచనలను ఆదరించి ప్రోత్సహించాయి. ఇప్పుడు శాంత్యాశ్రమ ప్రచురణలలో కూడా వీరి అనువాద గ్రంథానికి ఒక విశిష్ట స్థానం కల్గడం ముదావహం.

ఈ గ్రంథాన్ని అనువదించమని అమ్మగారిని కోరిన శ్రీ మాతాజీ వారు, పరమ సంతోషంతో అనువదించిన ఆత్మ సోదరి అరుణాదేవి గారు కృతకృత్యులై భక్తకోటి కృతజ్ఞతకు పాత్రులయ్యారు.

పాఠకులైన భక్తజనులు గూడ ఈ గ్రంథాన్ని అత్యంత భక్తి శ్రద్ధలతో పఠించి కృతకృత్యులు కాగలరని విశ్వసిస్తున్నాను.

శ్రీ మలయాళస్వాముల వారు బోధించినట్లు జడత్వాన్ని దూరం చేసి, చైతన్యం కల్గించే పనులు చేయాలి. ఈ గ్రంథ పఠనం అట్టి చైతన్యాన్ని పాఠకులకు ప్రసాదించగలదు. శాంతి సుఖాలను సమకూర్చగలదు.

లోకాస్సమస్తాస్సుఖినోభవన్తు

తిరుపతి
17-12-2015

**– సముద్రాల లక్ష్మణయ్య**

# విన్నపము

"భగవంతుని లీలలు విచిత్రంగా ఉంటాయి. జరగవలసినది జరిగే తీరుతుంది. అది ముందుగానే ఈశ్వరుని ఇచ్ఛ ప్రకారం నిర్ణయించబడుతుంది. ఈశ్వర సంకల్పమే జరుగుతుంది" అని మహాత్ములు చెపుతూ ఉంటారు. పరమపూజ్య "శ్రీ ఓంకార్ స్వామీజీ ఆత్మకథ" ఆంగ్లంలో గ్రంథరూపంగా 1977వ సంవత్సరంలో మొదటగా ప్రచురించ బడింది. కానీ దానిని తెలుగులోకి ఎవరు అనువదించాలి అన్నది అప్పుడే పరమేశ్వరుడు నిర్ణయించి ఉంటాడు అన్నది వాస్తవము. విచిత్రం ఏమిటంటే, ఆ సమయంలో నేను అప్పుడే పాఠశాల చదువు ముగించుకొని కళాశాలలో ప్రవేశించాను. 35 సంవత్సరముల తర్వాత జరగవలసినది అప్పుడే ఈశ్వరుడు నిర్ణయించాడు.

దాదాపు పది సంవత్సరముల క్రితం నేను కుటుంబ సమేతంగా కోటగిరి ఆశ్రమంలో జ్ఞానేశ్వరి మాతాజీ గారిని దర్శించుకున్నాను. తెల్లటి వస్త్రాలు ధరించి, దవళ కాంతులతో, తేజస్సుతో విరాజిల్లుతున్న ఆమె ముఖమండలం శాంతికి ప్రతీకగా దర్శనమిచ్చింది. ఆమె సన్నిధిలో అంతులేని శాంతిని అనుభవించాము. అది మా మొదటి పరిచయమే అయినా మాతాజీ గారు మాతో ఎంతో ప్రేమగా మాట్లాడారు. వారు నా రచనలన్నీ చదువుతున్నానని, చాలా ఆనందంగా ఉంటుందని చెప్పారు. రెండు సంవత్సరముల క్రితం మాతాజీ వద్ద నుండి ఉత్తరం వచ్చింది. శాంతి ఆశ్రమానికి త్వరలో శతాబ్ది ఉత్సవాలు జరగనున్నాయని, ఆ సందర్భంగా "శ్రీ ఓంకార్ స్వామీజీ ఆత్మకథ" గ్రంథాన్ని అనువాదం చేయాలని కోరారు. నాకు గ్రంథ రచనలో అనుభవం ఉంది కాని ఇప్పటి వరకూ అనువాద రచనలు చేయలేదు. అందులో ఒక మహాజ్ఞాని యొక్క ఆత్మకథ అనగానే అది నాకు సాధ్యపడుతుందా అని సందేహం కల్గింది. ఆ మాటే మాతాజీతో అన్నాను. వారు "అమ్మా! మీ రచనలన్నీ చదువుతున్నాను. మీ భాష, రచనాశైలి చాలా సరళంగా బాగుంటుంది. మహాత్ముల జీవిత చరిత్రలను మీరు చాలా రమ్యంగా వివరించే శైలి నాకు బాగా నచ్చింది. గురుదేవులు ఈ అనువాదాన్ని మీ చేతనే చేయించాలనే సంకల్పాన్ని నాకు కలిగించారు. అందువలన ఇది మీరే చేయాలి" అన్నారు.

వెంటనే నేను నాకు ఎంతో సన్నిహితులు, ఆత్మీయులు, పండితులు అయిన శ్రీమాన్ సముద్రాల లక్ష్మణయ్య గారిని సంప్రదించాను. వారు వెంటనే స్పందిస్తూ "ఓంకార్ స్వామీజీ మన మలయాళస్వామికి సమకాలికులు. వారిద్దరి భావాలు ఇంచుమించు ఒకే విధంగా ఉంటాయి. మీరు తప్పకుండా ఈ అనువాదాన్ని చేయండి" అంటూ ప్రోత్సహించారు. వారికి తెలిసిన అనేక విషయాలను కూడా వివరించారు.

"ఏకం సత్ విప్రా బహుధా వదంతి" ఉన్న సత్యము ఒక్కటే. దానిని మహాత్ములు పలువిధాలుగా వివరించారు అన్న వేద వాక్యాన్ని అనుసరించి శ్రీ రామకృష్ణ పరమహంస, శ్రీ వివేకానందస్వామి, శ్రీ శారదామాత, శ్రీ రమణ మహర్షి, శ్రీ రామతీర్థ, శ్రీ శివానంద స్వామి, శ్రీ మలయాళస్వామి లాంటి మహితాత్ములు లోకానికి సత్యాన్ని చాటి చెప్పటానికి వారి వారి పద్ధతుల్లో ఆచరించి చూపించారు. అలాంటి అవతార మూర్తుల కోవకు చెందినవారే శ్రీ ఓంకార స్వామి అని అర్థం చేసుకొని ఈ అనువాదాన్ని చేయటానికి నిర్ణయించుకొని మాతాజీ వారితో తప్పకుండా చేస్తానని చెప్పాను.

స్వతంత్ర రచనకి, అనువాదానికి చాలా తేడా ఉంటుంది. అలాగే మహాత్ముల జీవిత చరిత్రను వ్రాయటంలో కూడా సౌలభ్యం ఉంటుంది. రచయిత స్వేచ్ఛగా తన భావాన్ని, భాషను వాడుకోవచ్చు. కానీ అనువాదరచన అలా ఉండదు. ఒక భాష నుండి వేరొక భాషలోనికి అనువదించేటప్పుడు మూల గ్రంథానికి, భావానికి తేడా రాకుండా జాగ్రత్త వహించాలి. ఇంక ఆత్మకథను రచించేటప్పుడు మరింత జాగ్రత్త అవసరముంటుంది. అందునా అది ఒక ఆత్మజ్ఞాని ఆత్మకథ అయితే ఆ మహనీయుడి యొక్క స్వరూప స్థితికి వెళ్ళి అందుకు తగినట్లుగా వ్రాయవలసి వస్తుంది. అది మాటల్లో చెప్పినంత తేలికయిన విషయం కాదు. ఒక యజ్ఞంలాగా, ఒక తపస్సులాగా చేయాల్సి ఉంటుంది. రచన ప్రారంభించే ముందు ఈ విషయాలన్నీ ఆలోచించాను.

శ్రీ ఓంకార్ స్వామీజీ అనుభవజ్ఞాని. ఆయన ఆలోచనలు, ఆచరణ, వేదాంత ధోరణి చాలా మహోన్నతమయిన స్థాయిలో ఉంటాయి. అనువాదము పూర్తిగా అదే స్థాయిలో ఉండాలి అంటే రచయిత స్వామీజీ హృదయంలోనికి పరకాయ ప్రవేశం చేయాల్సి ఉంటుంది. పాఠకులకి, భక్తులకి గ్రంథం చదివేటప్పుడు ఎక్కడా రచయిత కనిపించకూడదు. స్వామీజీనే ప్రతి అక్షరంలో కూడా దర్శనమివ్వాలి. దాని కోసం నేను నేనుగా కాకుండా స్వామీజీ ఆత్మగా మారిపోవాలి. ఆ స్థితిలో ఉండి రచన సాగించాలి. దానికి ఎంతో సాధన అవసరమవుతుంది. అటువంటి సాధనకి కావాల్సిన శక్తిని ప్రసాదించమని రచన ప్రారంభించే ముందు ఓంకార్ స్వామీజీని ప్రార్థించాను.

పూజ్య జ్ఞానేశ్వరి మాతాజీ గారు నాకు ఓంకార్ స్వామీజీ ఆత్మ కథ ఆంగ్ల గ్రంథానికి అద్దేపల్లి వివేకానంద దేవి గారు చేసిన సంక్షిప్త అనువాదాన్ని పంపించారు. ముందుగా దానిని చదివాను. తర్వాత ఓంకార్ స్వామీజీ ఆంగ్ల గ్రంథాన్ని పూర్తిగా చదివాను. వెంటనే అనువాదం చేయకుండా ఒక సంవత్సర కాలం దాన్ని మననం చేస్తూ స్వామీజీ

హృదయాన్ని, స్వరూపస్థితిని సాధన చేస్తూ గడిపాను. పూర్తిగా తాదాత్మ్యస్థితి కలిగేదాకా వేచి ఉండి తర్వాత అనువాదము ఒక తపస్సు లాగా చేయటం మొదలుపెట్టాను. అనువాదము పూర్తి కావటానికి ఆరు నెలలు పట్టింది. మధ్యలో మాతాజీ గారు నాతో మాట్లాడినప్పుడు ఆమెకు నా అనుభవాలను వివరించసాగాను. అవి విని మాతాజీ గారు ఎంతో సంతోషించారు.

అనువాద గ్రంథంలో సర్వత్రా ఓంకారస్వామి భక్తులకు దర్శనమిస్తే నా ప్రయత్నము, పూజ్యశ్రీ జ్ఞానేశ్వరి మాతాజీ సంకల్పము నెరవేరినట్లుగా భావిస్తాను. జ్ఞానేశ్వరి మాతాజీ ఎంతో నిరాడంబరంగా కనిపిస్తారు. ఆమె పేరుకు తగినట్లుగా జ్ఞానం మూర్తీభవించిన ఈశ్వరి అనిపిస్తుంది. శారదామాత లాగా గూఢంగా గుప్తంగా ఉంటారు తప్ప వ్యక్తం కారు. ఆమె సంకల్పశక్తి చాలా గొప్పది. ఆమె గురుభక్తి వలన ఓంకారస్వామీజీతో అభేదస్థితిని పొందారు. ఆమెకు సర్వమూ గురుదేవులే. వారి సంకల్ప శక్తి అద్భుతంగా పనిచేసి ఈ అనువాదాన్ని చక్కగా జరిపించింది. ఈ ఉపాధి కేవలం సాక్షి మాత్రమే. వైభవమంతా శ్రీఓంకారస్వామీజీకి, శ్రీజ్ఞానేశ్వరి మాతాజీకి చెందుతుంది.

ఈ గ్రంథానికి నివేదన అందించిన మహామహోపాధ్యాయులు శ్రీ సముద్రాల లక్ష్మణయ్య గారికి కృతజ్ఞతలు. ఈ జ్ఞాన యజ్ఞం చేయడానికి అహర్నిశలు సహకరించిన నా భర్త గారయిన శ్రీ బొప్పన కృష్ణప్రసాద్ గారికి ధన్యవాదాలు. అలాగే ఆంగ్ల మూలంలోని కవితలను అనువదించడానికి తోడ్పడిన నా చిరంజీవులు ప్రియాంక, వెంకట్ తేజస్వీలకు నా ఆశీస్సులు. ఈ అనువాదాన్ని నాతో చేయించి నా సాధనకు పదును పెట్టిన పూజ్య మాతాజీకి పాదాభివందనాలతో...

సాధు సజ్జన సేవాభిలాషి

**బొప్పన అరుణాదేవి**

**15-12-2015**

# విషయసూచిక

| | |
|---|---|
| విశ్వశాంతి ప్రార్థన | iv |
| పీఠిక - స్వామి రామానంద తీర్థ | v |
| సమర్పణ - స్వామి ఓంకార్ | vii |
| హృదయపూర్వకమైన కృతజ్ఞత | viii |
| కృతజ్ఞతాభివందనములు | viii |
| నివేదన - డా॥ సముద్రాల లక్ష్మణయ్య | x |
| విన్నపము - బొప్పన అరుణాదేవి | xv |
| అధ్యాయం - 1 - బాల్యం | 1 |
| అధ్యాయం - 2 - ఉన్నత పాఠశాల విద్య | 3 |
| అధ్యాయం - 3 - యవ్వనపు కలలు | 7 |
| అధ్యాయం - 4 - చిన్నారి చెల్లెలు-ప్రేమమూర్తి నా తండ్రి | 9 |
| అధ్యాయం - 5 - అమెరికా ప్రయాణము | 11 |
| అధ్యాయం - 6 - భారతదేశానికి తిరిగి రావటం | 24 |
| అధ్యాయం - 7 - జబ్బులను నివారించటం | 29 |
| అధ్యాయం - 8 - వైరాగ్యము | 33 |
| అధ్యాయం - 9 - ఆత్మశోధన | 40 |
| అధ్యాయం - 10 - సన్న్యాస స్వీకారము | 44 |
| అధ్యాయం - 11 - స్వర్గాశ్రమము | 48 |
| అధ్యాయం - 12 - హిమాలయాలలో పాదయాత్ర | 63 |
| అధ్యాయం - 13 - ఆంధ్రదేశానికి తిరుగు ప్రయాణం | 73 |
| అధ్యాయం - 14 - చింతలూరు | 79 |
| అధ్యాయం - 15 - రక్షణ లేని వారిని రక్షించడానికి ప్రయత్నము | 83 |
| అధ్యాయం - 16 - గురుకులము | 88 |
| అధ్యాయం - 17 - రెండవ పర్యాయము అమెరికా ప్రయాణము, 1923 | 96 |
| అధ్యాయం - 18 - మరియామాత పవిత్ర మందిరం | 102 |
| అధ్యాయం - 19 - శ్రీ మరియా ఆశ్రమము | 106 |
| అధ్యాయం - 20 - మరికొంతకాలం మరియా ఆశ్రమంలో | 111 |
| అధ్యాయం - 21 - భారతదేశానికి తిరిగి వచ్చాము | 121 |
| అధ్యాయం - 22 - శాంతి ఆశ్రమానికి తిరిగి రావటం | 128 |

అధ్యాయం - 23 - మూడవ పర్యాయము అమెరికా ప్రయాణము, 1928 130
అధ్యాయం - 24 - ప్రకృతి సందర్శనానికై విహార యాత్ర 134
అధ్యాయం - 25 - రోసిక్రూషియన్ లాడ్జి సందర్శనం 140
అధ్యాయం - 26 - మరియా ఆశ్రమంలో నా జీవితం 146
అధ్యాయం - 27 - న్యూయార్క్‌లో శాంతి సంస్థ స్థాపన 150
అధ్యాయం - 28 - సముద్రము అందించిన సందేశం 156
అధ్యాయం - 29 - మంచు మీద జారిపడిపోయాను 168
అధ్యాయం - 30 - మౌన వ్రతం 175
అధ్యాయం - 31 - ఒంటి నిండా కట్లతో క్రిష్టమస్ పండగ సంబరాలు 181
అధ్యాయం - 32 - లాస్ ఎంజిల్స్‌లో క్రొత్త శాంతి కేంద్ర స్థాపన 185
అధ్యాయం - 33 - శాంతి సుసన్నా కొండలు 193
అధ్యాయం - 34 - కాలిఫోర్నియాకు వీడ్కోలు 198
అధ్యాయం - 35 - శాంతి కేంద్రాలు 202
అధ్యాయం - 36 - భారతదేశానికి తిరిగి రావటం 208
అధ్యాయం - 37 - సుశీలాదేవి భారతదేశం చేరుకుంది 215
అధ్యాయం - 38 - తోటపల్లి కొండల్లో శ్రీ శాంతి ఆశ్రమము 220
అధ్యాయం - 39 - స్వామీజీలు - యోగినిలు 224
అధ్యాయం - 40 - ఉపవాసం 230
అధ్యాయం - 41 - వివిధ ప్రాంతాల్లో పర్యటనలు 247
అధ్యాయం - 42 - మళ్లీ ఒళ్ళంతా కట్లు 258
అధ్యాయం - 43 - విశాఖపట్టణంలో క్రొత్త ఆశ్రమ నిర్మాణము 265
అధ్యాయం - 44 - జంతుబలులు 278
అధ్యాయం - 45 - అమెరికా నుండి ఆహ్వానము -
నాల్గవ పర్యాయము, 1937 282
అధ్యాయం - 46 - అమెరికా ప్రయాణంలో మధ్య మధ్య ఆగటం 287
అధ్యాయం - 47 - అమెరికా వారు స్వాగతం పలికారు - జులై, 1937 294
అధ్యాయం - 48 - ప్రేమ మతము 299
అధ్యాయం - 49 - అమెరికాలో శాంతి సందేశాలు 307
అధ్యాయం - 50 - స్వదేశానికి తిరిగి రావటం - జూన్ 1938 317
అధ్యాయం - 51 - తోటపల్లి కొండలకి తిరిగి వచ్చాము 326
అధ్యాయం - 52 - సోదరి సుశీలాదేవి 336

| | |
|---|---|
| అధ్యాయం - 53 - విశ్వశాంతి చిహ్నము | 343 |
| అధ్యాయం - 54 - రెండు అపురూపమయిన క్షణాలు | 349 |
| అధ్యాయం - 55 - ఆధ్యాత్మిక అనుభవాలు | 358 |
| అధ్యాయం - 56 - కైలాస ఆశ్రమము - మౌనంగా కొన్ని సంవత్సరాలు | 362 |
| అధ్యాయం - 57 - షష్టిపూర్తి - జనవరి 1956 - కుమారి జ్ఞానేశ్వరి | 375 |
| అధ్యాయం - 58 - శాంతి ఆశ్రమములో సేవా కార్యక్రమాలు | 382 |
| అధ్యాయం - 59 - కోటగిరిలో శాంతి కేంద్రము | 392 |
| అధ్యాయం - 60 - సోదరి సుశీలాదేవి జ్ఞాపకార్థం - డిసెంబర్ 1957 - నివాళులు | 399 |
| అధ్యాయం - 61 - సోహం బంధ విమోచనానికి దారితీస్తుంది | 405 |
| అధ్యాయం - 62 - శాంతి ప్రచారము | 412 |
| అధ్యాయం - 63 - సేవలోని వైభవము | 415 |
| అధ్యాయం - 64 - నా పూజ, భగవంతుని ఆరాధన | 418 |
| అధ్యాయం - 65 - ఉత్తర భారతదేశంలో తీర్థయాత్రలు - 1960 | 425 |
| అధ్యాయం - 66 - శాంతి ప్రార్థన గొలుసు | 431 |
| అధ్యాయం - 67 - కుమారి జ్ఞానేశ్వరి | 434 |
| అధ్యాయం - 68 - మహామండలేశ్వరులు స్వామి శివానంద మహరాజ్ గారి మహా సమాధి | 445 |
| అధ్యాయం - 69 - శాంతి పత్రిక - జనవరి 1964 - చికిత్సాలయంలో... | 450 |
| అధ్యాయం - 70 - వారసత్వము మరియు వీలునామా | 456 |
| అధ్యాయం - 71 - ఆత్మానుబంధాలు | 464 |
| అధ్యాయం - 72 - నేను మార్కండేయుడిని | 470 |
| అధ్యాయం - 73 - ప్రార్థనా మందిరము ప్రారంభోత్సవం - కోటగిరి శాంతి కేంద్రము 1966 | 474 |
| అధ్యాయం - 74 - శ్రీ స్వామి రామతీర్థ శాంతి కేంద్రము | 478 |
| అధ్యాయం - 75 - స్వర్ణోత్సవాలు - 1967 | 482 |
| అధ్యాయం - 76 - దాదా టి.ఎల్. వాస్వాని | 483 |
| అధ్యాయం - 77 - శ్రీ రామతీర్థ మెమోరియల్ -టెహ్రి -హిమాలయాలు | 484 |
| అధ్యాయం - 78 - ఆఖరి నలభై రోజుల తీర్థయాత్ర | 487 |
| అధ్యాయం - 79 - ఎన్నో ఘనకార్యాలు చేయవలసి ఉంది | 496 |
| అధ్యాయం - 80 - అనుగ్రహము - ఆశీస్సులు | 503 |
| ముగింపు | 508 |